విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల బుధవారం 25 డిసెంబర్ 2024 పేజీలు : 5 వెల : 2.00

## తెలంగాణలో వీ ఆర్ వొ వ్యవస్థ పునరుద్ధరణకు రేవంత్ చర్యలు





తెలంగాణలో వీ ఆర్ వొ మళ్లీ రానుంది. ఇక ఈ మేరకు తెలంగాణ రాష్ట్రంలో వీ ఆర్ వొ వ్యవస్థ పునరుద్ధరణకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం అందుతోంది.ఇందులో భాగంగానే.. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక అధికారిని నియమించనుంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. ఇక పాత ఉద్యోగులను మళ్లీ వీ ఆర్ వొ పోస్టుల్లోకి తీసుకోనున్నట్లు సమాచారం అందుతోంది.ఇందుకోసం ఈ నెల 28 వరకు గడువు విధిస్తూ సీసీఎల్ఏ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసింది రేవంత్ రెడ్డి సర్కార్. భూభారతి చట్టంలో భాగంగా వీ ఆర్ ఏ , వీ ఆర్ వొ వ్యవస్థను తీసుకురానుందట రేవంత్ రెడ్డి ప్రభుత్వం.

## ట్రిపుల్ ఆర్ సర్వేను అడ్డుకున్న రైతులు




ట్రిపుల్?ఆర్?సర్వే కోసం వచ్చిన అధికారులను సిద్దిపేట జిల్లా వర్గల్?మండలం సామలపల్లి రైతులు సోమవారం అడ్డుకున్నారు.వర్గల్ మండలంలోని సామలపల్లి గ్రామంలో ఆర్?అండ్?బీ, రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించేందుకు వెళ్లారు. గజ్వేల్ తూప్రాన్ రహదారికి ఇరువైపులా ఉన్న భూమితోపాటు స్థిర, చరా ఆస్తుల వివరాలు నమోదు చేసేందుకు రెవెన్యూ సిబ్బందితో కలిసి ఆర్ అండ్ బీ అధికారులు చేరుకున్నారు.భూములు కోల్పోతున్న బాధిత రైతులు, గ్రామస్తులు తమకు న్యాయం చేసేవరకు సర్వే చేపట్టొద్దని అధికారులను అడ్డుకున్నారు. కొందరు రైతులు అధికారులతో వాగ్వివాదానికి దిగారు. ఇప్పటికే కాలువలు, రహదారుల నిర్మాణంతో కోట్ల విలువైన వ్యవసాయ భూమిని కోల్పోయామన్నారు. ఈ సారి భూములతో పాటు ఇళ్లను కూడా కోల్పోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రూ.3 కోట్లకు పైగా ఎకరం భూమి విలువ ఉందని, తాము అంతవిలువైన భూములు కోల్పోతే ఇచ్చే పరిహారంతో గుంట భూమి కూడా కొనుగోలు చేయలేమని వాపోయారు.తమకు తగిన న్యాయం జరిగితేనే తమ భూములను ఇస్తామని చెప్పి, గ్రామస్తులు, రైతులు అధికారులను అక్కడ నుంచి వెనక్కి పంపించేశారు. విషయం తెలుసుకున్న బేగంపేట పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని రైతులకు నచ్చజెప్పారు.

## కొడుకును స్కూల్ బస్ ఎక్కిస్తుండగా విద్యుత్ షాక్..



ఆమె రోజులాగే సోమవారం ఉదయం కూడా తన కొడుకును స్కూల్ బస్సు ఎక్కించేందుకు వెళ్లింది. బస్సు రాగానే కొడుకును ఆ బస్ ఎక్కిస్తూ విద్యుత్ షాక్‌కు గురైంది. స్థానికులు రక్షించేందుకు ప్రయత్నించి ఆమె శరీరం నుంచి మంటలు రావడంతో భయంతో వెనుకడుగు వేశారు. ఆ తర్వాత బస్సును ముందుకు తీయించి తీవ్రంగా గాయపడిన మహిళను, ఆమె కొడుకును ఆస్పత్రికి తరలించారు.వివరాల్లోకి వెళ్తే.. కర్ణాటకలోని కలబురగికి చెందిన 34 ఏళ్ల మహిళ ఎప్పటిలాగానే సోమవారం కూడా అంగ వికలుడు అయిన తన కొడుకును స్కూల్ బస్సు ఎక్కించేందుకు తీసుకెళ్లింది. కాసేపు స్టాప్‌లో వేచిచూసిన తర్వాత బస్సు రావడంతో కొడుకును బస్సు ఎక్కించేందుకు ప్రయత్నించింది. అదే సమయంలో ఆమెకు విద్యుత్ షాక్ తగలడంతో కిందపడిపోయింది.స్థానికులు గమనించి ఆమెను రక్షించేందుకు ప్రయత్నించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉంది. ఘటనలో ఆమె కొడుకుకు కూడా గాయాలయ్యాయి. అయితే అతనికి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు.ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. స్కూల్ బస్సు ఆగిన చోట ఓ విద్యుత్ వైర్ తెగి వేలాడుతుండటమే ప్రమాదానికి కారణమని వారు తెలిపారు. తెగి వేలాడుతున్న విద్యుత్ వైర్ స్కూల్ బస్సుకు తగలడంతో.. బస్సు విద్యుత్ ప్రసరణ జరిగిందని, ఆ బస్సును బాధిత మహిళ పట్టుకోవడంతో విద్యుత్ షాక్‌కు గురైందని పోలీసులు నిర్ధారించారు. విద్యుత్ వైర్ వేలాడుతున్నా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యుత్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఇందిరమ్మ ఇళ్లు టార్గెట్


## ఫస్ట్ వాళ్లకే ఇస్తాం పొంగులేటి




వచ్చే నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్లు కట్టాలని టార్గెట్ గా పెట్టుకున్నామని చెప్పారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. అవినీతి లేకుండా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలన్నారు.ఇందిరమ్మ ఇళ్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు పొంగులేటి. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన .. పదేండ్లలో హౌసింగ్ సెక్టార్ ను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే ఇందిరమ్మ ఇళ్లు అని అన్నారు.అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నాం..పేద వాళ్లకు మంచి చేకూరేలా మీరు పని చేయాలి. ఇటీవల ప్రభుత్వం చేపట్టింది సర్వే కాదు.. ఎలిజబులిటీ ఆఫ్ ఇందిరమ్మ ఇల్లు..పరిశీలన.. దరఖాస్తుదారుడు ఇచ్చిన వివరాలు నిజమా కాదా అనేది పూర్తి బాధ్యత అధికారులదే. నిరుపేద వారికి మొదటి ప్రాధాన్యత ఇస్తాం. పాత కాంట్రాక్టర్ అనుకూలంగా ఉంటే వాళ్ళతో నిర్మాణం చేపిద్దాం. లేదంటే లబ్ధిదారులను గుర్తించి వారు నిర్మాణం చేసుకుంట అంటే నిధులు మంజూరు చేస్తాం. లబ్ధి దారులను గుర్తించడంలో చిన్న తప్పు జరిగినా కఠిన చర్యలు. గతంలో స్లాబ్ వేసి 3 సంవత్సరాలు గడిచినా లబ్ధి దారులకు నిధులు మంజూరు కాలేదు. అలాంటి వాటికి వెంటనే నిధులు మంజూరు చేయాలి. డబుల్ బెడ్ రూమ్ టవర్స్ విషయంలో పూర్తికాని వాటిని వెంటనే పూర్తి చేయాలి. పూర్తి చేయడానికి మరోసారి కాంట్రాక్టర్ కు అవకాశం. పాత రేట్ల ప్రకారం కాంట్రాక్టర్ ముందుకు రాకపోతే కాంట్రాక్ట్ క్లోజ్ చేయాలి. గ్రీన్ ఛానెల్ ద్వారా డబ్బులు విడుదల చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

## అధికారులకు బీ అలర్ట్..

## భూ రికార్డుల్లో తప్పులు చేస్తే ఉద్యోగం ఊస్ట్




భూరికార్డుల్లో అధికారులు తప్పులు చేస్తే వారి ఉద్యోగం ఊడనుంది. ఈ మేరకు కొత్తగా తేనున్న భూభారతి చట్టంలో ప్రభుత్వం కఠిన నిబంధనలు పెట్టింది. ఇటీవల అసెంబ్లీ, శాసనమండలిలో ఆమోదం పొందిన భూభారతి బిల్లును గవర్నర్ ఆమోదం కోసం ప్రభుత్వం పంపింది. గవర్నర్ ఆమోదించిన తర్వాత అది చట్టంగా మారనుంది. కొందరు అధికారుల తీరుతో భూరికార్డుల్లో తప్పులు జరుగుతున్నాయి. లంచాలకు ఆశపడడం, ప్రభుత్వంలోని పెద్దల మాటలు వినడం, వాళ్ల బెదిరింపులకు లొంగడం, ఇతర కారణాలతో కొందరు అధికారులు భూరికార్డులను సవరిస్తున్నారు. ఈ క్రమంలోనే భూవివాదాలు పెరుగుతున్నాయి. అయితే కొత్త భూభారతి చట్టంతో ఇలాంటి వాటికి పూర్తిగా చెక్?పడనుంది. రెవెన్యూ ఉద్యోగుల నుంచి కొంత వ్యతిరేకత వస్తున్నప్పటికీ, ఈ విషయంలో ముందుకే వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. భూముల వివరాలను తప్పుగా నమోదు చేస్తే, సదరు అధికారులపై క్రిమినల్?కేసులు కూడా నమోదు చేయనుంది. ఏ అధికారి స్థాయిలో తప్పు జరిగితే ఆ అధికారిపైనే చర్యలు తీసుకోనుంది. ఒకవేళ అధికారులందరూ తప్పు చేసినట్టు నిర్ధారణ అయితే, వాళ్లందరిపై చర్యలు తీసుకోవడంతో పాటు సర్వీస్?నుంచి తొలగించనుంది. ఇందుకు ఐఏఎస్?ఆఫీసర్లు కూడా అతీతులు కాదని సెక్రటేరియెట్ వర్గాలు వెల్లడించాయి. గ్రామానికో అధికారివీఆర్వోలు అవినీతికి పాల్పడుతున్నారని గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల్లో వీఆర్వో వ్యవస్థను రద్దు చేసింది. అలాగే వీఆర్ఏ వ్యవస్థను కూడా తొలగించింది. వీఆర్వోలు, వీఆర్ఏలను ఇతర శాఖల్లో సర్దుబాటు చేసింది. అయితే ఇప్పుడు ప్రభుత్వం గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా గ్రామానికో అధికారిని నియమించనుంది. దాదాపు 11 వేల మందిని గ్రామ స్థాయి అధికారులుగా తీసుకోనున్నట్టు తెలిసింది.గతంలో వీఆర్వోలు, వీఆర్ఏగా పని చేసినోళ్లను గ్రామ స్థాయి అధికారులుగా తీసుకోనుంది. ఇందుకు సంబంధించి సీసీఎల్ఏ, రెవెన్యూ ప్రిన్సిపల్?సెక్రటరీ నవీన్?మిట్టల్ ఇప్పటికే సర్క్యులర్ జారీ చేశారు. మొత్తం 11 వేల మందిలో సగం మందిని గతంలో వీఆర్వోలు, వీఆర్ఏగా పని చేసినోళ్లను తీసుకోవాలని.. మిగతా సగం మందిని డైరెక్ట్ రిక్రూట్ మెంట్ ద్వారా నియమించాలని సర్కార్ ఆలోచన చేస్తున్నది. దీనిపై త్వరలోనే నిర్ణయం తీసుకోనుంది.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## సినిమా ఇండస్ట్రీ, ప్రభుత్వం మధ్య వారధిగా ఉంటా దిల్ రాజు




టాలీవుడ్ ప్రముఖ సినీ నిర్మాత దిల్ రాజు సంధ్య థియేటర్ గతంలో తీవ్రంగ గాయపడి చికిత్స పొందుతన్న బాలుడు శ్రీతేజ ని కిమ్స్ హాస్పిటల్ లో పరామర్శించాడు. ఈ సందర్భంగా ప్రెస్ తో మాట్లాడుతూ శ్రీ తేజ ఆరోగ్యం గురించి డాక్టర్లని అడిగి తెలుసుకున్నానని అన్నారు. అలాగే శ్రీతేజ తొందరగానే కోలుకుంటున్నాడని అన్నాడు.ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని ఇక రేవతి కుటుంబానికి అండగా నిలిచి ఆదుకుంటామని అన్నాడు. ప్రస్తుతం ఇండస్ట్రీలో జరుగుతున్న గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశానని తెలిపారు. ఈ క్రమంలో ఇటీవల కు చైర్మన్ గా నియమించే సమయంలో ఇండస్ట్రీ కు ప్రభుత్వం కు బ్రిడ్జి గా పని చెయ్యాలని చెప్పారు. అలాగే శ్రీతేజ తండ్రి భాస్కర్ కి ఇండస్ట్రీ లో ఉద్యోగం ఇచ్చే ఆలోచన గురించి సిఎం కు చెప్తే..సిఎం మంచి నిర్ణయం అని చెప్పారని అన్నారు.ఇక అల్లు అర్జున్ ను కూడా కలసి అన్ని విషయాలు తెలుసుకుంటానని వెల్లడించాడు. తర్వాత భాస్కర్ ను అన్ని విధాలుగా అండగా ఉంటానాని హామీ ఇచ్చారు. త్వరలనే ఇండస్ట్రీకి సంబందించిన పెద్దలతో కలసి ముఖ్యమంత్రిని కలుస్తామని కూడా తెలిపారు. రేపు లేదా ఎల్లుండి సీఎం గారు అపాయిన్మెంట్ ఇస్తాను అన్నారు. ఇండస్ట్రీ నుంచి కొంతమంది పెద్దలతో సీఎం గారిని కలవబోతున్నాము. అయితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇండస్ట్రీని దూరం చెయ్యడం లేదు.. రకరకాల న్యూస్ లు వస్తున్నాయి.. అన్ని వార్తలు అవాస్తవమని కొట్టి పారేశారు.

## ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహించిన ఈటల రాజేందర్



**మేడ్చల్ జిల్లా డిసెంబర్ 24 మన వార్త జిల్లా ప్రతినిధిఅంతోని:**చర్లపల్లి రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ నేపథ్యంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహించిన మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్. ఇండస్ట్రీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో మినిస్టర్ క్వార్టర్స్ లో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మాజీ ఎంఎల్ఏలుఎన్వీఎస్ఎస్ ప్రభాకర్,భేతి సుభాష్ రెడ్డి, తాడూరి శ్రీనివాస్, జిహెచ్ఎంసి ఇలంబర్తి, ఏం డి.విష్ణువర్ధన్ రెడ్డి, రైల్వే కన్స్ట్రక్షన్ సి ఈ.సుబ్రమణ్య రైల్వే కోఆర్డినేషన్ రామారావు,కీసర ఆర్డీవో, కాప్రా డిప్యూటీ కమిషనర్ తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.రైల్వే స్టేషన్ కి అవసరం అయిన భూములు ఇచ్చేందుకు రెవెన్యూ, అటవీ భూములు కూడా కేటాయించేందుకు అంగీకరించారు. రాంపల్లి వైపు రోడ్లు, లైట్లు, ఇతర మౌలిక వసతులు వెంటనే పూర్తి చేస్తామని జిహెచ్ఎంసి అధికారులు తెలిపారు. అంతకంటే ముందు చర్లపల్లి రైల్వేస్టేషన్లో రైల్వే, మున్సిపల్, రెవెన్యూ,ఎలక్ట్రికల్, టౌన్ ప్లానింగ్, అధికారులతో సమావేశం అయిన ఈటల రాజేందర్,మాజీ ఎంఎల్ఏ లు మిగిలి ఉన్న పనులు,28 వ తేదీ న జరుగనున్న స్టేషన్ ప్రారంభోత్సవ ఏర్పాట్లపై సమీక్షించారు.

## మొత్తం ఇండస్ట్రీని బోనులో నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారు




**-పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్..**

**మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 24 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని:** కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్ ను చూసి, ఆయన ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్స్ తో మాట్లాడి,కుటుంబసభ్యులను పరామర్శించిన మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, ఎంఎల్ఏ రాకేష్ రెడ్డి.ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ..సిఎం రేవంత్ రెడ్డి సినిమా ఇండస్ట్రీ మొత్తాన్ని బోనులో నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారు.క్రికెట్ ప్లేయర్స్, పొలిటికల్ లీడర్స్, సినిమా స్టార్స్ వీరికి పెద్ద ఎత్తున మాస్ ఫాలోయింగ్ ఉంటుంది.వారు ఎక్కడికి వెళ్ళినా పెద్దఎత్తున జనం వస్తారు.కాబట్టి వారి పర్యటన ఉన్నప్పుడు ముందస్తు ఏర్పాట్లు అవసరం.సినిమా విడుదల అయినప్పుడు వేల మంది వచ్చే అవకాశం ఉంటుంది.థియేటర్ యాజమాన్యం పోలీసులకు ముందే సమాచారం ఇచ్చాం అంటున్నారు.పోలీసులు మేము అనుమతి ఇవ్వలేదని అంటున్నారు. ఏదీ ఏమైనా,ఎవరి నిర్లక్ష్యమైనా ఒక నిండు ప్రాణం పోవడం బాధాకరం.వారి బాబు ప్రాణం కోసం కొట్టుమిట్టాడుతున్నాడు.కుంభమేళాలో కూడా తొక్కిలాటలు జరుగుతాయి.ప్రభుత్వాలకు రెండు విశేష అధికారాలు ఉంటాయి ఎవరినైనా ఎప్పుడైనా అరెస్టు చేయొచ్చు,ఎవరిమీద నైనా పన్నులు వేయవచ్చు.అంతమాత్రనా ఏది పడితే అది చేస్తాము అంటే ప్రజలు సహించరు.నేను ఇక్కడికి వచ్చింది శ్రీతేజ త్వరగా కోలుకోవాలని,వారి కుటుంబానికి ధైర్యం చెప్పడానికి వచ్చాను. దీన్ని రాద్ధాంతం చేస్తుంది బీజేపీ కాదు కాంగ్రెస్ పార్టీ. గంటలకొద్దీ అసెంబ్లీలో చర్చ పెట్టింది వారు.మొత్తం ఇండస్ట్రీని బోనులో నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. దీనిని రాజకీయపరంగా కాకుండా,చిల్లర వేషాలు వేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

## హోం మంత్రి అమిత్ షా ను బర్తరఫ్ చేయాలి



**మహబూబ్ నగర్. డిసెంబర్ 24. మన వార్త ప్రతినిధి :**

హోం మంత్రి అమిత్ షా పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పైన అనుచితమైన వ్యాఖ్యలు చేసినందుకు గాను ఎఐసిసి ఇచ్చిన పిలుపు మేరకు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు జరిగింది. నడుచుకుంటూ ర్యాలీ గా వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పైన అనుచితమైన వ్యాఖ్యలు చేసిన హోంశాఖ మంత్రి అమిత్ షా ను వెంటనే బర్తరఫ్ చేయాలని, దేశానికి ఆయన క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ మోహన్ రావు కి ఎమ్మెల్యేలు , కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మెమోరండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి సభ్యులు వంశీచంద్ రెడ్డి, మహబూబ్ నగర్ డిసిసి అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, సిజె బెనహర్, ఆజ్మత్ ఆలి,ఏర్పుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్ అంబేద్కర్ అవమానించడం చాలా బాధాకరం కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్,డిసెంబర్,24,(మన వార్త)**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని తూంకుంట మందాయపల్లి అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ పార్లమెంటరీ సమావేశాలలో కేంద్ర హోం శాఖ మంత్రివర్యులు అమిత్ షా భారత రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ అవమానించిన విధానాన్ని తీవ్రంగా ఖండించడం జరిగింది.అనంతరం మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ కలిసి వినతి పత్రం అందజేస్తూ కేంద్ర మంత్రివర్యులు అమిత్ షా తగిన చర్యలు తీసుకోవాలని కూన శ్రీశైలం గౌడ్ కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, ఇంచార్జ్ జంగయ్య యాదవ్, పరమేశ్వర్ రెడ్డి, భూపతి రెడ్డి, చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**వేములవాడ, డిసెంబర్ 24 (మన వార్త ప్రతినిధి నందు రావు):** నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ్ రెడ్డి రాజన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించార స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకుని సేవలో తరించారు,నాగిరెడ్డి మండపంలో ఆలయ పర్యక్షకులు బి.తిరుపతి రావు ఎమ్మెల్యే దంపతులకు శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదం ఇచ్చారు.వారి వెంట ప్రోటోకాల్ ఏఈఓ అశోక్ ,ఎన్ ,రాజేందర్, సింహాచారి ఆలయ సిబ్బంది ఉన్నారు.

## ఉరుసు ఏర్పాట్లను పకడ్బందీగానిర్వహించాలని ఆదేశించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి జిల్లా డిసెంబర్ 24 మన వార్త జిల్లా ప్రతినిధి :**మౌలాలి గుట్ట పై వచ్చే నెల 13వ తేది నుండి 21వ తేది వరకు జరగనున్న ప్రతిష్ఠాత్మక ఉరుసు ఉత్సవాలకు కావలసిన ఏర్పాట్లు అనగాతాత్కాలిక లైటింగ్ 1000ఎమర్జెన్సీ ట్రాన్స్ఫార్మర్ 1మౌలాలి కమాన్ నుండి గుట్ట మీది వరకు రోడ్ల మరమ్మత్తులుమొబైల్ టాయిలెట్స్ వాటర్ ట్యాంకర్లుమెడికల్ ఎమర్జెన్సీ టీమ్ లను ఏర్పాటు చేసి నగర నలుమూలల నుండి వచ్చే భక్తులకు అసౌకర్యం కలుగకుండా చూడాలని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని కలిసి ఉరుసు నిర్వాహక కమిటీ సభ్యులు, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.బల్దియా,హెచ్.ఎం.డబ్ల్యూ.ఎస్.ఎస్.బి, విద్యుత్తు శాఖ మరియు డి.ఎం.హెచ్. ఓ లతో మాట్లాడారు, అన్ని శాఖల సిబ్బందిని అప్రమత్తం చేసి ఉరుసు ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఉరుసు నిర్వాహక కమిటీ ఇన్చార్జి సయీద్, రజా అలీ, భాగ్యనంద్ రావు, ఉస్మాన్,సంతోష్ నాయుడు,నవాబ్, మారుతి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి..



**మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 24 మనవార్త జిల్లా ప్రతినిధి అంతోని** :ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా వైద్య చికిత్స కోసం దరఖాస్తు చేసుకున్న మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని వెంకటాపురం డివిజన్ కు చెందినలబ్దిదారులకు క్యాంపు కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి.మచ్చ బొల్లారం డివిజన్ కు చెందిన.అల్వాల్ డివిజన్ కు చెందిన డేనియల్ కి 60,000 శ్రీనివాస్ రావ్ కి 51,000.వెంకటాపురం డివిజన్ కు చెందిన చంద్ర శేఖర్ పిళ్ళై కి 60,000.మహేశ్వర్ రావు కి 28,500.రామ్ కుమార్ గౌడ్ కి 40,500.నేరేడుమేట్ డివిజన్ కు చెందిన యాదగిరి కి 60,000.కెయిత్ మైఖేల్ కి 60,000.ప్రసన్న కి 56,500.వినాయక్ నగర్ డివిజన్ కు చెందిననర్సింహులు కి 60,000.లక్ష్మమ్మ కి 60,000.వీర బ్రహ్మ చారి కి 60,000.మౌలాలి డివిజన్ కు చెందినశంకర్ రావుకి 60,000.ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కు చెందిన సంతోష్ కుమార్ కి 21,500.సంగీత కి 43,500.శివ రామ కృష్ణ కి 52,500.మల్కాజిగిరి డివిజన్ కు చెందిన సాయి రామ్ కి 43,500.శశి రేఖ కి 27,500.ప్రణయ్ సాగర్ కి 15,500.లక్ష్మీ నరసమ్మ కి 44,000.గౌతమ్ నగర్ డివిజన్ కు చెందిన వసుంధరకి 21,500.బాల నర్సింహులుకి 38,000.రూపాయల చెక్కులను పంపిణీ చేశారు.మొత్తం తొమ్మిది లక్షల అరవై నాలుగు వేల రూపాయల సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.

## కరకగూడెం మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 102 నూతన అంబులెన్స్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 24 (మనవార్త ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల పరిధిలోని ప్రాథమిక వైద్యశాలలో నూతన 102, అంబులెన్స్ లను పినపాక ఎమ్మెల్యే శ్రీ లిపాయం వెంకటేశ్వర్లు లి డిఎంహెచ్వో భాస్కర్ నాయక్ జెండా ఊపి ప్రారంభించారు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కారం మధు ఎమ్మెల్యే,గారికి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా లిఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం ఆసుపత్రికి అంబులెన్స్ కేటాయించాలంటే గత ప్రభుత్వం ద్వారా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో, తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యం కోసం ఎలాంటి ఇబ్బందులు పడకుండా, ఏదైనా ప్రమాదానికి గురైతే వెంటనే ఆసుపత్రికి వెళ్లే విధంగా అంబులెన్స్ లను కేటాయించారని తెలిపారు.ప్రవేట్ హాస్పిటల్ లకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు అన్ని రకాల మెరుగైన వైద్యం అందిస్తూ, గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు కూడా మెరుగైన వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి వైద్య అవసరం వచ్చిన ఇతర ప్రాంతాలకు, ఇతర రాష్ట్రాలకు, వెళ్లే అవసరం లేకుండా మన ప్రాంతంలోనే మెరుగైన వైద్యం అందించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేసిన లిపినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి డి ఎం హెచ్ ఓ భాస్కర్ నాయక్ ,కరకగూడెం ఎమ్మార్వో నాగ ప్రసాద్ మెడికల్ ఆఫీసర్ కారం మధు గారు,కరకగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇక్బాల్ హుస్సేన్ తాజా మాజీ ఎంపీటీసీలు,సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సుజాతనగర్ మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 24 (మన వార్తా ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్)**

సుజాతనగర్ మండలం పలు కుటుంబాలు ప్రమర్శించిన కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య భద్రాద్రి జిల్లా బి ఆర్ ఎస్ అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు తల్లి అకాల మరణం చెందినారు వారికి నివాళు లర్పించడం జరిగినది 2 బేతంపూడి గ్రామపంచాయతీ ఎక్స్ ఎంపీటీసీ ఎస్కే కాజామియా తల్లి ఈరోజు అకాల మరణం చెందినారు వారి కుటుంబానికి పలువురు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు బత్తుల వీరయ్య పాటుగా అన్నపురెడ్డి శ్యాంసుందర్ రెడ్డి డాక్టర్ సాంబశివరావు చిట్టూరి సుధీర్ కుమార్ చంద్రు నాయక్ పూల్ సింగ్ సాయి తదితరులు పాల్గొని నివాళులర్పించినారు.

## కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పలు ఆహ్వానాల,వినతులు



**కుత్బుల్లాపూర్,డిసెంబర్,24,(మన వార్త)**

పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ కలిసి పలు ఆహ్వాన పత్రికలు, వినతి పత్రాలు అందజేయగా సానుకూలంగా స్పందించారు.

## గురుకుల అజ్ఞానం నాశనం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు




**గజ్వేల్ డిసెంబర్ 24(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో విద్యార్థులు విషాహారం వల్ల, పాముకాట్ల వల్ల ప్రాణాలు కోల్పోతున్నా, రేవంత్ ప్రభుత్వంలో కనీస చలనం కనిపించడంలేదు. విద్యార్థులు భయాందోళనకు గురవుతూ తమ ఇళ్లకు వెళ్ళిపోతున్నారు ఇప్పటికే రాష్ట్రంలో 57 మంది విద్యార్థులు మరణించడం కొంతమంది ఫుడ్ పాయిజన్ తో ఆస్పత్రిలో చేరారు ఇవి అన్ని నీకు కనిపించలేవా కేసీఆర్ ఆనవాళ్లను తుడిపేస్తానంటూ రేవంత్ రెడ్డి గారు గుర్తుపెట్టుకోండి దేశానికే ఆదర్శంగా నిలిచిన గురుకుల వ్యవస్థను నాశనం చేస్తూ, విద్యార్థుల భవిష్యత్తును అగాధంలోకి నెట్టేస్తున్నాడు గురుకుల విద్యార్థుల కోసం ఏదో ఒక నిర్ణయం తీసుకోకపోతే కచ్చితంగా తరపున రాష్ట్ర మొత్తం ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తాము అని గజ్వేల్లో గల క్యాంప్ ఆఫీస్ లో ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాన కార్యదర్శి నవాజ్ హెచ్చరించారు.

# అమిత్ షా రాజీనామా చెయ్యాలని కాంగ్రెస్ డిమాండ్




**జహీరాబాద్, డిసెంబర్ 24 (మన వార్త):** బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ పేరును చులకన చేస్తూ మాట్లాడిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజీనామా చెయ్యాలని నినాదాలు చేస్తూ జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటం, జహీరాబాద్ ఎంపి సురేశ్ శెట్కార్ చిత్రపటం తో ఉన్న బ్యానర్ పై అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, రాజీనామా చెయ్యాలి అంటూ ఉన్న బ్యానర్ తో జహీరాబాద్ పట్టణం జాతీయ రహదారి 65 పై ర్యాలీ నిర్వహించారు. జహీరాబాద్ పట్టణ, ఆయా మండలాల, గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు డాక్టర్ అంబేద్కర్ చిత్ర పటంతో అమిత్ షా డౌన్ డౌన్ అంటూ ర్యాలీలో పాల్గొన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షులు కండెం నర్సింలు, పురపాలక సంఘం మాజి వైస్ చైర్మన్ ఖాజా, మాజి కోప్షన్ సభ్యులు మోయిజ్, మండల నాయకులు నర్సింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ సామేల్, సీనియర్ నాయకులు కిషన్ పవార్, భీమయ్య, జనార్ధన్ తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా సర్వేలో పాల్గొన్న 22వ వార్డ్ కౌన్సిలర్ భోజి రెడ్డి



**డిసెంబర్ 24 మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణంలోని గాంధీనగర్ కాలనీ 22వ వార్డులోప్రజా పాలన లో భాగంగా ఖాళీ స్థలం ఉన్నవారికి ఇంద్రమ్మ ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తుంది.అందులో భాగంగా ఈరోజు 22వ వార్డు కౌన్సిలర్ భోజిరెడ్డి తమ వార్డులో ప్రతి నిరుపేదకు అండగా ఉంటూ ఇందిరమ్మ ఇండ్ల అర్హులైన ప్రతి ఒక్కరికి వచ్చే విధంగా ఆఫీసర్ల కు సహకరిస్తూ 22వ వార్డ్ లో పాల్గొనడం జరిగింది. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తుందని అందులో భాగంగానే ఈరోజు 22వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగానిరుపేద కుటుంబాలకు అర్హత ఉన్న లబ్ధిదారులకు పథకాలు అమలు అయ్యేలా ఈరోజు కాలనీలో తిరగడం జరిగిందని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో కౌన్సిలర్ భోజి రెడ్డితో అధికారులు తదితరులు ఉన్నారు.

## జాతీయస్థాయి సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన పొన్న వైష్ణవి



**తెలంగాణస్టేట్ఇంచార్జి, భాస్కర్ చారి,డిసెంబర్24, మనవార్త.** ఈ నెల 26వ తేది నుండి29 వరకు ముంబైలో జరిగే జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలో తెలంగాణ రాష్ట్రం నుండి జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ కు చెందిన పొన్న వైష్ణవి పాల్గొననుందని బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ వీవీ రమణ తెలిపారు.పొన్న వైష్ణవి ఖాజీపేటలోని మెలుహా పాఠశాలలో పదవ తరగతి చదుతుంది.బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలి



**–జిల్లా కలెక్టర్ ప్రావీణ్య..**
**హనుమకొండ జిల్లా డిసెంబర్24(మనవార్తప్రతిని):** మంగళవారం ఎల్కతుర్తి జంక్షన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను కుడా వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాక్డే తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు లేకుండా త్వరగా పూర్తి చేయాలని, లైటింగ్,జంక్షన్ నిర్మాణం పనులు త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుడా సిపిఓ అజిత్ రెడ్డి,ఈ ఈ భీమ్రావు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి అమిత్ షాను వెంటనే భర్తరఫ్ చేయాలి



**–బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి కాదాసి రవీందర్ డిమాండ్...**
**మంచిర్యాల్ డిసెంబర్ 24 ( మన వార్త ప్రతినిధి మహేష్ )**
కేంద్ర మంత్రి అమిత్ షా పార్లమెంట్ హాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని బీఎస్పీ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం బీఎస్పీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న శాంతియుత నిరసన కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నాయకులు నిరసనకు దిగారు. అనంతరం జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్ కు వినతిపత్రం అందించారు, ఈ సందర్భంగా బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి కాదాసి రవీందర్ మాట్లాడుతూ కేంద్ర హెూం శాఖ మంత్రిగా ఉన్నటువంటి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై హేళన చేసే విధంగా మాట్లాడడానికి తీవ్రంగా నిరసిస్తున్నామని దేశ ప్రజలందరికీ బహుజనులకు క్షమాపణ చెప్పాలని బిజెపి పార్టీ కేంద్ర మంత్రి పదవి నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిఎస్పి చెన్నూరు నియోజకవర్గం అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ బామ్ సేఫ్ నాయకులు వేముల కిరణ్ మంచిర్యాల పట్టణ నాయకులు ఏం రాములు, నస్పూర్ మండల అధ్యక్షుడు రామిల్ల రాజేష్, వేల్పుల తిరుపతి, బొజ్జ ప్రణయ్, మంతెన రవివర్మ, మైస మల్లయ్య, దుర్గం విజయ్ కుమార్, వేముల వీరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఒకటో వార్డుని (దద్దనాల చెరువు) ను మరచిన మున్సిపాలిటీ అధికారులు రాజకీయ నాయకులు



**హుజూర్ నగర్ డిసెంబర్ 24 మనవార్త**
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం ఒకటో వార్డు దద్దనాల చెరువు కాలనీలో సరైన రోడ్లు, మురుగు కాల్వలు లేక మా గల్లీ వాసులు నానా ఇబ్బందులు పడుతున్నారు. కనీసం ఈ 15 సంవత్సరాలలో ఒక తట్ట మట్టి కూడా మున్సిపాలిటీ నుంచి మా గల్లీలో పోయలేదని కమిషనర్ కి తెలియ చేశారు..దద్దనాల చెరువు కాలనీలో సరైన వసతులు కల్పించడంలో నగర పాలక సంస్థ విఫలమైంది అందుకే మొన్న వర్షాలకు చాలా ఆస్తి నష్టం జరిగిందని తెలియజేశాను మొన్న వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను మరమ్మత్తుల కొరకు హుజూర్ నగర్ మున్సిపాలిటీకి ఇరిగేషన్ శాఖ మంత్రి సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పర్యటించి 90 లక్షలు ఇచ్చినారు కానీ ఒక్క రూపాయి మా కాలనీలలో ఒకటో వార్డులో ఖర్చు పెట్టకుండా మీ చావు మీరు చావండి అనే విధంగా రాజకీయ నాయకులు మున్సిపాలిటీ అధికారులు ప్రవర్తించినట్టుగా ఉంది.పట్టించుకోని మున్సిపల్ అధికారులు రోడ్లు బాగు చేయాలని అనేకసార్లు మున్సిపల్ అధికారులకు వార్డ్ కౌన్సిలర్ కు రోడ్డు దుస్థితిని తెలియచేసిన 15 ఏళ్లుగా సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని షేక్ ముస్తఫా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు మారుతున్నా 15 ఏళ్లు గా సమస్య మాత్రం అలాగే ఉంటోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా హుజూర్ నగర్ నగర పాలక సంస్థ అధికారులు స్పందించి సీసీ రోడ్డు డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని ఈరోజు ముస్తఫా మునిసిపాలిటీ కమిషనర్ శ్రీనివాసరెడ్డి కి కాలనీలోని వాస్తవాలు తెలియజేసి రోడ్ల పరిస్థితి ఫోటోలా రూపంలో చూపించి రోడ్లు మరియు డ్రైనేజ్ కొరకు ప్రత్యక శ్రద్ధ చూపించాలని కోరడం జరిగింది.

# రైస్ మిల్లర్ల అసోసియేషన్ నిర్లక్ష్యం



**–కార్మికుల సమ్మె బాట..**
**హుజూర్ నగర్ డిసెంబర్ 24 మన వార్త**
హుజూర్ నగర్ నియోజకవర్గం పట్టణంలోని రైస్ మిల్ డ్రైవర్లు వేతన ఆల్వేస్లు పెంచడంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నిర్లక్ష్యం వహించటం తో కార్మికుల సమ్మె నోటీస్ ఇవ్వాలని ఏకగ్రీవంగా జనరల్ బాడీ సమావేశం తీర్మానం చేయడం జరిగింది అని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి తెలిపినారు.ఈరోజు మార్కెట్ యార్డ్ నందు రైస్ మిల్ డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశంలొ శ్రీ తల రోషపతి పాల్గొని మాట్లాడుతూ రైస్ మిల్ డ్రైవర్ల ప్రతి రెండు సంవత్సరాలకి ఒకసారి జరిగే అగ్రిమెంట్ అక్టోబర్31నాటికి పూర్తి అయినందున గతంలో రెండు సార్లు కోర్కెల నోటీసులు ఇచ్చిన మిల్లర్స్ యాజమాన్యం స్పందించకపోవడం అన్యాయమని రోషపతి అన్నారు తక్షణమే కార్మికులు న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని మిల్లర్ల ని కోరినారు.హుజూర్ నగర్ లో గత పాతిక సంవత్సరాల నుండి వామపక్ష ఉద్యమాలు ఎన్నోసార్లు అర్హులైన కార్మికులకి ఇండ్లు ఇవ్వాలని ఆందోళన చేసిన ఉద్యమంలో గత10 సంవత్సరాలు సుమారు సీతారామచంద్ర రామస్వామి గుట్ట వద్ద ఇందిరమ్మ ఇళ్లని నిర్మించినారు అందులో అర్హులైన వారికి ఇండ్లు ఇవ్వాలని అలాగే అర్హులైన వారికి తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని పార్టీలకతీతంగా అర్హులైన వారికి న్యాయం చేయాలని ఈ సందర్భంగా కార్మికులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ డ్రైవర్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు టిఎన్టియుసి గుండె పోయిన వెంకన్న కంకణాల రామయ్య చొప్పెర కోటయ్య డిప్ల వెంకన్న శ్రీను బ్రహ్మం రాజు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## మహిళలు తమ కాళ్ళ మీద తాము నిలబడాలి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్. డిసెంబర్ 24. మన వార్త ప్రతినిధి :**
మహబూబ్ నగర్ బ్రాండ్ ఇమేజ్ ను ప్రపంచానికి పరిచయం చేద్దాం 240 మంది శిక్షణ పొందుతున్న వారికి ఉచితంగా ఆయా ట్రేడ్ లకు సంబంధించిన మెటీరియల్స్ అందజేత తెలంగాణ రాష్ట్రం లో మీరు స్ఫూర్తి గా నిలవాలి, రోల్ మోడల్ గా ఎదగాలి మహిళలు తమ కాళ్ళ మీద తాము నిలబడాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు ఎమ్మెల్యే తన సొంత నిధులతో ఉచితంగా అందిస్తున్న నైపుణ్య శిక్షణ తరగతులు అద్భుతంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా వివిధ ట్రేడ్లలో శిక్షణ పొందుతున్న 240 కి ఉచితంగా ఆయా ట్రేడ్ లకు సంబంధించిన మెటీరియల్స్ ను ఆయన అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ సెంటర్ ను మనం మన రాష్ట్ర ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభించుకున్నామని, ఎక్కడ ఎవరికి పరిచయం చేసిన మహబూబ్ నగర్ ఫస్ట్, నవరత్నాలు గురించి చెప్పుతారని, ఇక్కడ శిక్షణ పొందుతున్న మహిళల గురించి మాట్లాడుతారని, మీరంతా శిక్షణ లో మంచిగా మెలుకువలు నేర్చుకొవాలని ఆయన చెప్పారు. మీరు ఇక్కడ నేర్చుకున్న ఈ శిక్షణ మీ జీవితానికి ఆధారం కావాలని, మీ కాళ్ళపైన మీరు నిలిచి మహబూబ్ నగర్ వారికే కాదు తెలంగాణ రాష్ట్రం లోని వారికి స్ఫూర్తిగా నిలవాలని, మీ తోటివారికి రోల్ మోడల్ గా ఎదగాలని, మీ అందరి సహకారం తో మహబూబ్ నగర్ బ్రాండ్ ఇమేజ్ ను ప్రపంచానికి పరిచయం చేయాలన్నదే నా ఆశయం అని ఆయన చెప్పారు. మీరు కలలు నిజం కావాలని ఆకాంక్షించే వారిలో నేను మొదటి వ్యక్తినని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ , డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సాయిబాబా, రాములు యాదవ్, గుండా మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి



**–షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**
**–చించోడు, దేవునిపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ సర్వే కార్యక్రమానికి హాజరు...**
**–ప్రతి పేదవాడికి పథకం అందేలా చూడాలని అధికారులకు ఎమ్మెల్యే శంకర్ ఆదేశం..**
ఇందిరమ్మ ఇళ్ల సర్వే ఎలాంటి అవాంతరాలు లేకుండా పకడ్బందీగా పూర్తీ చేయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఫరూక్ నగర్ మండలం చించోడు, దేవునిపల్లి గ్రామాల్లో స్థానిక ఎంపీడీవో బన్సీలాల్ ఆధ్వర్యంలో ఇళ్లు లేని నిరుపేదలు సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా సర్వే సిబ్బంది చేస్తున్న ఇంటింటి సర్వేను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ నిరుపేదలను గుర్తించి ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. లబ్దిదారుల వివరాలు ఆప్ లో నమోదు చేస్తున్న ప్రక్రియను పకడ్బందీగా నమోదు చేయాలని సూచించారు. గత పది ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల ఆశ చూపి గ్రామాల్లో ఎక్కడ ఒక ఇల్లు కూడా ఇవ్వలేదని అన్నారు. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వ్యవహరించారని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మహిళలతో ప్రత్యేకంగా మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణం, సిలిండర్ పై సబ్సిడీ, ఉచిత కరెంటు, గృహాలకు కరెంటు, ఇంకా తదితరు అంశాలను వారిని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద ప్రజలను అన్ని విధాల ఆదుకునేందుకు కృతనిష్యంతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులతోపాటు గ్రామ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్రైస్తవులందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు

**–సందెల రాజు మాదిగ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు..**
**హసన్ పర్తి డిసెంబర్24(మనవార్తప్రతినిధి కొడెపాకశ్రీకాంత్):**యేసు క్రీస్తు పుట్టిన రోజునే ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ పండుగ జరుపుకొని ఎంతో పవిత్రంగా భావిస్తారు. యేసు క్రీస్తు జన్మించి నేటికి 2024 సంవత్సరాలు దాటిన యేసు కరుణా మయుడు గాను దయామయుడు గాను క్రైస్తవులతో ఆరాధనలు అందుకుంటున్నాడు. రోమ్ సామ్రాజ్యాన్ని పాలించే ఆగస్టు సీజర్ తన రాజ్యంలో ఎంత మంది జనాభా ఉన్నారో లెక్కించాడు సులభంగా ఈ లెక్కలు సేకరించడానికి వీలుగా ప్రజలందరూ ఎవరి స్వగ్రామాలకు వాళ్లు డిసెంబర్ 25 తేదీలోగా చేరుకోవాలని ఆజ్ఞాపించాడు. అదే సమయంలో సామ్రాజ్యంలోని నజరేతు పట్టణములో ఉండే మరియా యోసేపు కు వివాహం నిశ్చయమైంది.ఆమె దేవుని అనుగ్రహం వలన గర్భం దాల్చింది. ఆమెకు పుట్టిన శిశువు దేవుని కుమారుడు తనను నమ్మిన ప్రజలందరినీ వారి పాపాల నుంచి రక్షిస్తాడు అని పలికింది దీంతో యోసేపు దైవాజ్ఞ ను అనుసరించి మరియ ను ప్రేమతో ఆదరించాడు. ఆ రాత్రి ఊరి పక్క పొలాల్లో కొంత మంది తమ గొర్రెల మందలకు కాపలా కాస్తున్నారు ఆ సమయంలో ఆకాశము నుంచి ఒక దేవదూత ముందుకు దిగి వచ్చాడు ఆ దూత చుట్టూ వెలుగులు ప్రసారించడం తో గొర్రెల కాపరులు భయపడ్డారు అప్పుడు ఆ దేవదూత మీరు భయపడకండి మీకు ఒక సంతోషకరమైన శుభవార్తను తెలియజేయడానికి వచ్చాను బెత్లహేమ్ లో నీ పశువుల పాకలో లోక రక్షకుడు పుట్టాడు ఆయనే మీ అందరికీ ప్రభువు ఒక పసికందు గుడ్డలో చుట్టి పశువుల తొట్టిలో అమ్మ పొత్తిల్లలో పడుకొని ఉంటాడని ఇవే మీకు ఆనవాళ్లని అతడే లోక రక్షకుడు అని చెప్పాడు గొర్రెల కాపర్ల తో ఈ విషయం చెబుతుండగనే ఆ ప్రాంతమంతా ఆకాశమును నుండి దిగివచ్చిన దేవ దూతలతో నిండిపోయింది.ఇది ఈ పండుగ ప్రత్యేకత క్రిస్మస్ ముందు రోజు రాత్రి శాంతా క్లాస్ ఆకాశము నుంచి ధ్రువపు జంకలు లాగే బండిలో వచ్చి పిల్లలకు బహుమతులు ఇచ్చి వెళ్తాడని నమ్ముతారు అందుకోసం పిల్లలు తమ మేజోలను వేలాడదీసి ఉంచుతారు ఇలా ఉంచితే శాంతి క్లాస్ వాటిలో బహుమతులను వేసి వెళ్తాడని నమ్మకం క్రిస్మస్ రోజున బంధు మిత్రుల ఇళ్లకు వెళ్లి శుభాకాంక్షలు తెలుపుతారు ఈ క్రిస్మస్ సంవత్సరానికి ఒకసారి మాత్రమే వస్తుంది కాబట్టి వచ్చినప్పుడు ప్రేమాభిమానాలను సుఖ సంతోషాలను తెస్తుందని నమ్ముతారు.

## మూడు ట్రాక్టర్లు, జెసిబి సీజ్ ఐదుగురిపై కేసు నమోదు



**శాయంపేట మనవార్త (డిసెంబర్ 24)** అక్రమంగా చెరువుల్లో నుండి మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లను సీజ్ చేసిన సంఘటన శాయంపేట మండలంలో జరిగింది. శాయంపేట ఎస్సై జె.పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం శాయంపేటకు చెందిన ధైనంపల్లి రాజు, విజయ్, ఆరేపల్లి కి చెందిన నాగులగాని నాగరాజు, ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఆసీస్ కుమార్ లు ట్రాక్టర్ డ్రైవర్లుగా పనిచేస్తున్నారు. ఆరేపల్లి కి చెందిన జెసిబి ఓనర్ బూర్గుల రాజకుమార్ ఆదేశాలతో అక్రమంగా చెరువుల నుండి మట్టిని తరలిస్తున్నారు. పక్కా సమాచారంతో పోలీసులు మూడు ట్రాక్టర్లు ఒక జెసిబి అయిదురు వ్యక్తులపై కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పరమేష్ తెలిపారు.

## రైతుపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి...

**-పరిస్థితి విషమం..**



**వీణవంక, డిసెంబర్ 24, (మన వార్త విలేకరి):** వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు తెల్లవారుజామున రైతు మారం వెంకట రాజిరెడ్డిపై దాడి చేసి, తీవ్రంగా గాయపరిచారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన మారం వెంకట రాజిరెడ్డి రోజు మాదిరిగానే మొక్కజొన్న చేనుకు నీళ్లు కడుదామని వెళ్ళాడు. అతనిని గమనించిన ముగ్గురు దుండగులు మొఖానికి మాస్కులు ధరించి, రైతు రాజిరెడ్డిపై ఇష్టనుసారంగా దాడికి పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన సంఘటనపై అర తీస్తున్నారు. చుట్టుపక్కల రైతులు గమనించి, హుటాహుటిన ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో వరంగల్ ఆసుపత్రికి తరలించారు. ఏదిమైనప్పటికీ రైతు రాజిరెడ్డిపై జరిగిన దాడిపై హిమ్మత్ నగర్ గ్రామంలో భయానక పరిస్థితులు నెలకొన్నాయి.


## ధర్నాను విజయవంతం చేయండి..

**-టీపీటీఫ్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి అవినాష్..**



**జమ్మికుంట, డిసెంబర్ 24( మన వార్త ప్రతినిధి):** కేజీబీవీ, యూఆర్ ఎస్ సమగ్రశిక్ష ఉద్యోగులు న్యాయపరమైన సమస్యల పరిష్కారానికై డిసెంబర్ 10 నుండి నిరసన కార్యక్రమాలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం పట్ల నీరసనను మరింత ఉధృతం చేసేందుకై టీపీటీఫ్ ఆధ్వర్యములో డిసెంబర్ 26 న ఇందిరాపార్క్ వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టనుదని ఈ ధర్నాను విజయవంతం చేయడానికి ఉపాధ్యాయులు, సమగ్రశిక్ష ఉద్యోగులు, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు వేల సంఖ్యలో తరలిరావాలని కరీంనగర్ జిల్లా టీపీటీఫ్ ఉపాధ్యాక్షులు మర్రి అవినాష్ పిలుపునిచ్చారు. కస్తూరిభా పాఠశాలలు ఏర్పాటుచేసి అందులో బోధన, భోధనేతర సిబ్బందితో వెట్టిచాకిరి చేయిస్తున్నారని, గురుకుల పాఠశాల మాదిరిగా వీరికి సర్వీస్ రూల్స్ ను రూపొందించి ఇతర ప్రభుత్వ ఉపాధ్యాయులకు వర్తించే అన్నిరకాల సౌకార్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జమ్మికుంటలో జరిగిన ధర్నా సన్నద్దత సమావేశములో పాల్గొని మాట్లాడారు. సమగ్రశిక్ష ఉద్యోగులందరిని విద్యాశాఖలో విలీనం చేసి, కాంట్రాక్టు వ్యవస్థను పూర్తిగా రద్దు చేయాలని టీపీటీఫ్ కార్యదర్శి కోడిగూటి తిరుపతి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో జమ్మికుంట మండల భాద్యులు కొండపాక తిరుపతి, చెన్నబోయిన బాబాయ్య, ఎన్ ప్రభాకర్, టీపీటీఫ్ పూర్వ రాష్ట్రకార్యదర్శి గుంటి ఎల్లయ్య తదితరులు పాల్గిన్నారు.

## వేములవాడ అర్బన్ రూరర్ నాయి బ్రాహ్మణ సభ్యులు ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ కు వినతి పత్రం



**వేములవాడ డిసెంబర్ 24 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** వేములవాడ అర్బన్ రూరర్ నాయి బ్రాహ్మణ సభ్యులు శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం రెండో కళ్యాణకట్ట. పనిచేస్తున్న నాయి బ్రాహ్మణలు టికెట్ కమిషన్ కోసం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కు మంగళవారం నాయి బ్రాహ్మణులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీలైనంత త్వరగా ఆలయ ఈవో తో మాట్లాడి రెండో కళ్యాణ కట్ట సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దేవస్థానం వారు ఆర్సీ నెం ఏ2/19/2014 తేది: 30-01-2014 న ఇచ్చిన పత్రిక ప్రకటన ప్రకారముగా మా యొక్క పూర్తి వివరాలు కులధృవీకరణ పత్రములను, జతచేసి దేవస్థానం కార్యాలయంలో అప్పచెప్పడం జరిగింది. తలనీలాల టెండరుకు ముందు మమ్ముల్ని శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్తానం అధికారుల పిలుపు మేరకు దరఖాస్తు చేసుకున్నవారు దేవస్థానమునకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా 2వ కళ్యాణ కట్టలో తలనీలాలు తీయుట జరుగుతుంది. వచ్చిన వారందరూ కలిసికట్టుగా ఉ%శీ%డి నాయిబ్రాహ్మణ సేవాసంఘం రూరల్, అర్బన్ వేములవాడగా ఏర్పడడం జరిగింది. కావున ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు పెద్దపెల్లి నరసయ్య, ప్రధాన కార్యదర్శి కళ్యాణ లక్ష్మణ్, ఉపాఅధ్యక్షులు కోత్వాల్ నరసింహులు, గడ్డం తిరుపతి, గడ్డం నరేష్, కోశాధికారి వెలిశాల తిరుపతి, సూత్రం శ్రీనివాస్, ఓరగంటి శ్రీశైలం, వడ్నాల తిరుపతి, గంగిపేల్లి రవి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మర్రి చెట్టు కింద మనోళ్లు సినిమా షూటింగ్ ప్రారంభం



**జమ్మికుంట, డిసెంబర్ 24( మన వార్త ప్రతినిధి):** శ్రీ నరసింహా చిత్రాలయ బ్యానర్ పై నరేష్ వర్మా ముద్దం దర్శకత్వంలో మర్రి చెట్టు కింద మనోళ్లు సినిమా రానుంది. కరీంనగర్ జిల్లా యూట్యూబ్ రైటర్ అనిల్ చొప్పరి మరియు హాస్య నటుడు ప్రసాద్ పుదరిలకు ఈ సినమాలో నరేష్ వర్మ అవకాశం ఇచ్చినట్లు అనిల్ కుమార్ తెలిపారు. ఇలాంటి మరెందరో ప్రతిభావంతులకి కూడా అవకాశం ఇస్తాను అని దర్శకులు తెలిపారు. ప్రమోవ్ దేవా, రంధీర్, కీర్తన స్వర్గం , ముస్కాన్ రాజేందర్ హీరో హీరోయిన్ లు గా నటిస్తున్నారు, ఈ చిత్రానికి సంబంధించిన ప్రాంభోత్సవాన్ని ప్రముఖ హాస్య నటులు బాబు మోహన్ క్లాప్ కొట్టి ప్రారంభించారు, ఈ కార్యక్రమం లో రాజీవ్ కనకాల, పృధ్విరాజ్, తెలుగు ఫిలిమ్ ఛాంబర్ అధ్యక్షులు దామోదర్ ప్రసాద్, నిర్మాత సీ కళ్యాణ్, హాజరయ్యారు.

## టీ ఎన్ జీ ఓస్ యూనియన్ ఆధ్వర్యంలో క్రిస్టమస్ వేడుకలు





**హనుమకొండ జిల్లా డిసెంబర్ 24(మనవార్త ప్రతినిధి కొడెపాక శ్రీకాంత్):** హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ఐఏఎస్ క్రిస్మస్ కేక్ కట్ చేసి జిల్లా ప్రజలకు ఉద్యోగులకు, అధికారులకు వారి కుటుంబ సభ్యులకు అందరికీ పేరుపేరునా క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ లో పండుగలన్నీ ఉద్యోగులు అందరూ కుటుంబ సభ్యులుగా ఘనంగా జరుపుకుంటున్నామని ఈ సందర్భంగా టీ ఎన్ జీ ఓస్ యూనియన్ నేతలకు కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ నేతృత్వంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకోవడం ఉద్యోగులందరికీ ముందే క్రిస్మస్ వచ్చినట్టుగా ఉంది అని పేర్కొన్నారు. ప్రపంచమంతా జరుపుకునే పండుగ క్రిస్మస్ అని పేర్కొన్నారు. జిల్లా ఉద్యోగుల పక్షాన కలెక్టర్ ,జిల్లా అధికారులందరికి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన వారందరికీ క్రిస్మస్ కేక్ మరియు స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వెంకరెడ్డి,డి అర్ ఓ గణేష్, డిఅర్డిఎ పిడి మేన శ్రీనివాస్, డి ఎమ్ హెచ్ ఓ అప్పయ్య, ట్రెజరీ అధికారులు ఎ టి ఓ శ్రీనివాస్ రెడ్డి,అన్వర్,జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్ కేంద్ర సంఘ నేతలు శ్యాంసుందర్,కత్తి రమేష్,రాము నాయక్, మొయిస్,లక్ష్మీప్రసాద్,జిల్లా నేతలు రాజేష్ ఖన్నా,భగవన్ రెడ్డి, భరత్,గౌతమ్, పావని,నవీన్,భరత్,అశోక్,వెంకన్న,అనూవ్, ,ప్రణయ్,పృధ్వి,అశోక్,కృష్ణ,పైడి రాజు,భాస్కర్,రమేష్, మహమూద్,గోవర్ధన్,రజిత,రఫీ,మాధవి,సింధు రాణీ,ప్రణీత్,కల్యాణి,సరస్వతి,రావళిక,గోపి కృష్ణ, వెంకట్రం,విజయ లక్ష్మి,సురేందర్,ఎర్ర ప్రగడ, వెంకట స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి బ్యాంకు ఖాతాదారు కుటుంబానికి ప్రమాద భీమా చెక్కు అందజేత



**జమ్మికుంట, డిసెంబర్ 24( మన వార్త ప్రతినిధి):** ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు, జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో గాయత్రి బ్యాంకు ఖాతాదారుడైన గాడి అనీల్ యొక్క కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల భీమా చెక్కును పంపిణీ చేశారు. గాడి అనీల్ ఒక ప్రమాదంలో మరణించారు. మృతుడికి ది గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు యందు గల గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాపై గల ప్రమాదబీమా సౌకర్యం ద్వారా అతని తండ్రి గాడి రవీంధర్ కు లక్ష రూపాయల భీమా చెక్కును హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు మరియు బ్రాంచి మేనేజర్ ఒద్దుల మహేంధర్ ల చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ బాబు మాట్లాడుతూ మాట్లాడుతూ ఖాతాదారులకు ఖాతాదారులకు కనీస డిపాజిట్ నే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ పేద మరియు మధ్యతరగతి వినియోగదారులకు ప్రమాద భీమా కల్పిస్తూ వారికి అండగా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. గాయత్రి బ్యాంకు వినియోగదారుల ఆర్థిక ప్రగతికి సహకారం అందిస్తుందని అభినందించారు. 24 గంటలు ఏ టీ ఎం లలో నగదు అందుబాటులో ఉంచడం ద్వారా జమ్మికుంట మరియు పరిసర ప్రాంత ప్రజలకు నగదు అవసరాలను తీరుస్తుందని చెప్పారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ ఒద్దుల మహేంధర్ మాట్లాడుతూ వినియోగదారులకు మైక్రో ఏ టీ ఎం, ఏ ఇ పీ ఎస్ సేవల ద్వారా వినియోగదారులకు చెల్లింపులు చేయడం జరుగుతుందన్నారు. తక్కువ వడ్డీకే బంగారు ఆభరణాలపై గ్రాముకు అత్యధికంగా రూ 5,000 తో ఋణాలను అందిస్తున్నారని, అలాగే రైతులకు వ్యవసాయ రుణాలను కూడా అందిస్తున్నారని తెలిపారు. జమ్మికుంట పరిసర గ్రామాలలో 16 బ్యాంకింగ్ కరస్పాండెంట్లను నియమించారని, తద్వారా పెన్షనర్లు మరియు ఇతర ఖాతాదారులు ఈ బ్యాంకింగ్ కరెస్పాండెంట్ల వద్ద బ్యాంకు లావాదేవీలను నిర్వహించుకోవచ్చని తెలిపారు. సేవింగ్ ఖాతాలు ప్రారంభించుటకు కావలసిన ఫోటో మరియు జిరాక్స్ బ్యాంకు యందే ఉచితంగా అందిస్తున్నామని, వ్యాపారస్తులకు వ్యాపార వృద్ధికై ఋణాలను అందిస్తున్నామని వినియోగదారులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## నేడు,రేపు ఇందిరమ్మ ఇండ్ల సర్వే యథాతథంగా కొనసాగుతుంది..



**శంకరపట్నం:డిసెంబర్ 23(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** ఈనెల 25,26 తేదీలలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే యథాతథంగా కొనసాగుతుందని శంకరపట్నం మండల తహసిల్దార్ బత్తుల భాస్కర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల ప్రజలు ఇంటి వద్ద అందుబాటులో ఉండి ఆధార్ కార్డు, భూమి వివరాలు,నాలా పన్ను, ఇంటి పన్ను రషీదు లు అందుబాటులో ఉంచుకొని సర్వేకు వచ్చే అధికారులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా మండల ప్రజలకు క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యావేత్త వి. నరేందర్ రెడ్డి కి బీసీ జేఏసీ సంఘాల సంపూర్ణ మద్దతు..



**కరీంనగర్,డిసెంబర్24( మన వార్త ప్రతినిధి):** రాబోయే పట్టభద్రులు ఎన్నికలలో కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్,మెదక్ నియోజకవర్గ పట్టబద్రుల అభ్యర్థి వి .నరేందర్ రెడ్డి కి బిసి జేఏసీ పక్షాన సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ మంగళవారం స్థానిక ప్రెస్ భవన్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బీసీ సంఘాల జేఏసీ నాయకులు కేశిపెద్ది శ్రీధర్ రాజు మాట్లాడుతూ ఆంధ్ర విద్యా సంస్థలకు దీటుగా కరీంనగర్ లో విద్యాసంస్థలు ప్రారంభించి మధ్యతరగతి విద్యార్థులకు విద్యను అందించుతున్నారని అన్నారు. బీసీ జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో గతంలో ఒక బీసీ నాయకునికి మద్దతు పలికిన ఆ నాయకుడు ఉద్యోగం వదిలి 19 సంవత్సరాల సర్వీసు వదిలి శాసనమండలికి పోటీ చేస్తున్నానని ప్రకటించి దానిని చూసి మేము మద్దతు ఇవ్వగా ఆ తర్వాత ఆయన ప్రభుత్వ ఉద్యోగాన్ని నిర్లక్ష్యం చేసి ఉద్యోగానికి వెళ్లకుండా సొంతగా ఒక పబ్లికేషన్ ఏర్పాటు చేసి కోట్లాది రూపాయలు సంపాదించుకున్నాడని చెప్పారు. ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగపరిచిన అలాంటి వ్యక్తికి మద్దతు ఇవ్వద్దని గత 30 సంవత్సరాల నుండి కరీంనగర్ లో అందరికి అందుబాటులో ఉండి అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పిస్తూన్న వ్యక్తి నరేందర్ రెడ్డి అని అలాంటి విద్యావేత్తకు మద్దతు ఇవ్వాలని బీసీ జేఏసీ సంఘాలు నిర్ణయించిందన్నారు. కులాలకు మతాలకు అతీతంగా అన్ని వర్గాలకు చేయూతనిస్తున్న డాక్టర్ వి నరేందర్ రెడ్డి ని శాసనమండలికి పంపించాలని నిర్ణయించినట్లు తెలిపారు. తన విద్యా సంస్థలలో చాలామంది నిరుపేద విద్యార్థులకు ఉచితంగా ఫీజుల రాయితీ లు ఇవ్వడం జరిగింది ప్రతి విద్యార్థి సంఘానికి ప్రతి కుల సంఘానికి ప్రతి రాజకీయ పార్టీకి సమావేశాలు సభలు లకు అనేక రకాలుగా మద్దతు ప్రకటిస్తూ తెలంగాణ ఉద్యమంలో తన విద్యార్థులు తన కళాశాల బస్సులు అన్నింటిని సమకూర్చి ఉద్యమంలో ముందు వరుసలు ఉన్నారు. ఎలాంటి మచ్చలేని నిస్వార్థ సేవ చేసే నాయకున్ని ఎన్నిక లాంచనమే అని చెప్పారు. రాజకీయ కుతంత్రాలు చేస్తూ కొంత మంది నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని, వారందరికీ ఈ సమావేశం వేదికగా హెచ్చరిస్తున్నామన్నారు. అందరికీ తగిన రీతిలో బుద్ధి చెప్తామని శాంతియుత వాతావరణంలో ఎన్నికలలో తాము చేసే పనులు తాము చేయబోయే పనులు చెప్పుకుంటూ పట్టభద్రులను ఓట్లు అడగాలి కానీ నీచ నికృష్ట ప్రచారాలకు పాల్పడదని చెప్పారు. శాంతియుత వాతావరణం లో ఎన్నికలకు వెళ్లాలని రాజకీయ నాయకులకు పట్టబద్రులు ఎమ్మెల్సీలు పోటీ చేసే వాళ్లకు బీసీ జేఏసీ పక్షాన విన్నవించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు రాచమల్ల రాజు , దొగ్గలి శ్రీధర్, సిరిశెట్టి రాజేష్ గౌడ్ , దేవరకొండ సంతోషి లక్ష్మి , గడమల్ల శ్రీనివాస్ , తిప్పర్తి స్వరాజ్ తోపాటు బీసీ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు



**చందుర్తి మండలం.డిసెంబర్ 24. (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** చందుర్తి మండలం జోగపూర్ గ్రామంలో వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ముందస్తు క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పిల్లలు వివిధ వేషధారణలతో ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకలలో పాఠశాల సిబ్బంది ప్రతిభ, మల్లీశ్వరి, సంధ్యారాణి, వనజ, మౌనిక, మాధవి, కవిత, శిరీష, అనిత, శ్రీలత మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మర్రి జనార్ధన్ రెడ్డి గారిని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన



**– బీఆర్ఎస్ నాయకులు..**

**డిసెంబర్ 24 మన వార్త ప్రతినిధి**

నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి తండ్రి ఇటీవల మరణించిన నేపథ్యంలో, నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం నేరళ్లపల్లి గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లి, మర్రి జనార్ధన్ రెడ్డి ని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు, మాజి ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మరియు బీఆర్ఎస్ పార్టీ నేతలు. తదితరులు ఉన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు అందిస్తున్న ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్



**డిసెంబర్ 24 మన వార్త ప్రతినిధి**

కడ్తాల్ మండలంలోని సలార్పూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ కు మంజూరైన 30వేల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులను లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా బాధితులకు అందించారు. పేద బడుగు బలహీన వర్గాలకు ఆపద వస్తే కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకొని సీఎం సహాయ నిధిని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ మాజీ ఎంపిటిసి ప్రియా రమేష్ డైరెక్టర్ సేవ్య నాయక్ నాయకులు పాండు శ్రీను టిక్ లాల్ శ్రీను భీమన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఎదురుగా ఢీకొన్న రెండు ఆర్టీసీ బస్సులు తప్పిన పెను ప్రమాదం




**శంకరపట్నం,డిసెంబర్ 24(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

రెండు ఆర్టీసీ బస్సులు ఎదురుగా ఢీకొనగా పెను ప్రమాదం తప్పింది. శంకరపట్నం మండలం తాడికల్ గ్రామంలో మంగళవారం బోధన్ డిపోకు చెందిన ఎక్స్ప్రెస్ కరీంనగర్ వైపు వెళ్తుండగా, వరంగల్ డిపోకు చెందిన డీలక్స్ బస్సు వరంగల్ వైపు వెళ్తుండగా రెండు బస్సులు ఎదురెదురుగా ఢీకొన్నాయి.బస్సు డ్రైవర్ రాఘవేందర్ కుడి చేయికి గాయాలు కాగా ప్రయాణికులు క్షేమంగా బయటపడ్డారు. డీలక్స్ బస్సుకు పెను ప్రమాదం తప్పగా ఊపిరి పీల్చుకున్నారు.

## రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్మికులతో మెరుగైన ఒప్పందాలు చేసుకోవాలి



**–ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎర్రగానీ నాగన్న..**

**హుజూర్ నగర్ డిసెంబర్ 24 మనవార్త**

హుజూర్ నగర్ పట్టణలో హుజూర్ నగర్ పారు బాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశం స్థానిక హుజూర్ నగర్ పద్మశాలి భవనంలో ఐ ఎన్ టి యు సి. బి ఆర్ ఎస్ కె వి సి ఐ టి యు చెందిన సలిగంటి జానయ్య సలవారి సైదులు పర్వతాలు అధ్యక్ష వర్గంగా వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి ఎరగని నాగన్న గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను యాజమాన్యాలు నేటి ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచడానికి ముందుకు రావాలని అదేవిధంగా ఈ ఎస్ ఐ పి ఈ విషయంలో నిర్లక్ష్యం చేయరాదని కోరినారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ కె వి జిల్లా నాయకులు పచ్చిపాల ఉపేందర్ సి ఐ టి యు జిల్లా నాయకులు శీలం శ్రీను మాట్లాడగా ఐ ఎన్ టి యు సి నాయకులు బెల్లంకొండ గురువయ్య చింతకాయల రాము చిట్యాల అమర్నాథరెడ్డి మేళ్లచెరువు మొక్కంటే మేకపోతుల వీరబాబు మరియు రెడ్డి వెంకన్న ఎర్రయ్య తిరపయ్య కోటేశ్వరరావు ధన మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసిన అయ్యప్ప స్వాములు..



**జమ్మికుంట, డిసెంబర్ 24( మన వార్త ప్రతినిధి):** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కరీంనగర్ లో అయ్యప్ప గురు స్వామి గడప నాగరాజు ఆధ్వర్యంలో జమ్మికుంటకు చెందిన అయ్యప్ప స్వాములు బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ తో కలిసి మంగళవారం సంజయ్ కుమార్ ను కలిశారు. సుమారు 300 మంది అయ్యప్ప స్వాములు జనవరి 5, 9 తేదీలలో శబరిమలై వెళ్లడం కొరకు మూడు నెలల క్రితం కోర్బా ఎక్స్ ప్రెస్ రైలు టికెట్లు బుక్ చేసుకోవడం జరిగిందని,అనివార్య కారణాలవల్ల ట్రైన్ ను రైల్వే శాఖ రద్దు చేయడంతో అయ్యప్ప స్వాములు తీవ్ర ఆందోళనతో బండి సంజయ్ కలిసి రద్దయిన రైలును పునరుద్ధరించే చూడాలని కోరారు.వెంటనే స్పందించిన కేంద్ర మంత్రి సంబంధిత రైల్వే అధికారులతో మాట్లాడి స్వాములకు ఇబ్బంది కలగకుండా చూడాలని తన కార్యదర్శి ఐఏఎస్ అధికారి వంశీకి చెప్పారు.ఈ కార్యక్రమంలో సుధాకర్ గురుస్వామి, మణికంఠ స్వామి, రాజశేఖర్ స్వామి, గోపి స్వామి, నిఖిల్ స్వామి, మల్లేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మానసిక అనారోగ్యంతో వృద్ధురాలు మృతి



**ఇల్లంతకుంట డిసెంబర్ 24 ( ప్రభ న్యూస్ ప్రతినిధి )**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్ద లింగాపూర్ గ్రామానికి చెందిన బండ గాలవ్వ (80) కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధ పడుతుంది.పలు ఆసుపత్రులు వైద్యం చేయించుకున్న ఆరోగ్యం బాగా కాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది.ఆదివారం రాత్రి అందరూ పడుకున్నాక బీపీకి గుండెకు సంబంధించిన ట్యాబ్లెట్లు ఎక్కువ మోతాదులో వేసుకునడం వలన ఉదయం వాంతులు కావడం వలన కొడుకు రామచంద్రం ఏమైంది అని తల్లిని అడగగా నాకు జీవితంపై విరక్తి చెంది నేను టాబ్లెట్లు ఎక్కువ మోతాదులో వేసుకున్నాను అనగా వెంటనే సిరిసిల్ల గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించారు.అక్కడ డాక్టర్లు చూసి సీరియస్ గా ఉండడం వలన మెరుగైన చికిత్స గురించి సిద్దిపేట ప్రైవేట్ హాస్పిటల్లో చేర్పించారు.మంగళవారం రోజున చికిత్స పొందుతూ మరణించిందని తెలుపగా.ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి అనంతరం మృతురాలి కొడుకు బండ రామచంద్రం ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు.

## అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..



**–43 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ..**

**వేములవాడ, డిసెంబర్ 24 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

అభివృద్ధి సంక్షేమానికి ప్రజా ప్రభుత్వంలో సమ ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.మంగళవారం వేములవాడ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వేములవాడ రూరల్ మండల పరిధిలోని 43 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారాక్ చెక్కులను,8 లక్షల 75 వేల విలువ గల 26 ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను ప్రభుత్వ విప్ పంపిణీ చేశారు..వారు మాట్లాడుతూ కాంగ్రెసు ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు పోతున్నామన్నారు ,ఇప్పటికే మహిళా తల్లులకు ఉచితా బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని తెలిపారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆనాడు రైతులకు ఉచిత కరెంటు ప్రారంభించారని,మహిళలను లక్షాధికారులు చేయడానికి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేశారన్నారు. రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వంలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయడం జరుగుతుందన్నారు.. ప్రతీ పెద వారికి మెరుగైన వైద్యం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందనీ తెలిపారు. వేములవాడ నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు సుమారు 10 కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, ఎల్ వో సి లను మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో సుమారు 800 కోట్ల పైచీలకు ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా లబ్ధిదారులకు ఇవ్వడం జరిగిందనీ తెలిపారు.గత పాలకులు మన ప్రాంతంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పట్టించుకోలేదన్నారు..రాజన్న ఆలయం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని,కొన్ని అంశాలపై కొందరు ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు ఎవరు నమ్మవద్దని అన్నారు. జనవరి నుండీ రేషన్ దుకాణల ద్వారా సన్నపు బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు..త్వరలోనే రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్,తహాశీల్దార్ డి.సుజాత,ఎంపీడీవోలు రాజు మల్హోత్రా, శ్రీనివాస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాలకుర్తి పరశురాములు, చెరుకు శంకరయ్య, మానుకోట పర్శరములు, డిసిసి ఉపాధ్యక్షులు సంఘ స్వామి యాదవ్,రూరల్ మండల అధ్యక్షులు వకులాభరణం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రంగు వెంకటేశం, సోయినేని కర్ణాకర్, సయ్యద్ ఆదిల్ పాషా, నీరటీ మల్లేశం, చిలక ప్రభాకర్, రోమాల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయడమే ప్రభుత్వ లక్ష్యం



**–అభివృద్ధితోపాటు సంక్షేమ కార్యక్రమాలనిర్వహణ...**

**–రైతును రాజు చేయడమే సీఎం ఉద్దేశం...**

**ములుగు డిసెంబర్ 24 మనవార్త**

రోడ్లను మండల కేంద్రాలకు అనుసంధానం చేస్తూ నూతన రోడ్లను ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.మంగళవారం జిల్లాలోని కన్నాయిగూడెం, ఏటూరు నాగారం, మంగపేట మండలంలలో 17 కోట్ల 98 లక్షల రూపాయలతో ఏర్పాటు చేయనున్న రోడ్లు, నూతన భవన నిర్మాణాల పనులకు రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎస్ పి షభరిష్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయడంతో ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలల నూతన భవనాల నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ భవనాలు లేనిచోట నూతన పరిజ్ఞానంతో భవనాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.రాష్ట్రంలోని రైతులను రాజులను చేయాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2 లక్షల రూపాయల వరకు రైతుల రుణాలను మాఫీ చేశారని, రానున్న రోజులలో రైతు బంధు అందించడంతో పాటు భూమిలేని నిరుపేద రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు అందజేయడానికి ప్రభుత్వ నిర్ణయించిందని అన్నారు.మహిళలు ఆర్థికంగా ఎదగడంతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఉద్దేశంతో మహిళల కోసం ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందని, ఇప్పటికే రాష్ట్రంలో 52 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించగా, మన జిల్లాలో 187 మంది ఉపాధ్యాయులుగా, 40 మంది పోలీస్ కానిస్టేబుల్ గా ఎంపికయ్యారని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేదింటి వారికి ప్రభుత్వ పథకాలను అందజేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు.కన్నాయిగూడెం మండల కేంద్రంలో లైబ్రరీ సెంటర్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటానని సీతక్క తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, పంచాయితి రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు మోలుగూరి సదయ్య..



**జమ్మికుంట, డిసెంబర్ 24( మన వార్త ప్రతినిధి):**

మనకొండూర్ ఎమ్మెల్యే తలపెట్టిన పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు మోలుగూరి సదయ్య పాల్గొన్నారు.ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు రాజ్యసభలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వాక్యాలకు నిరసనగా మంగళవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో కోర్టు చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, కలెక్టరేట్ కరీంనగర్ వరకు పాదయాత్ర గా వెళ్లి కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు మోలుగూరి సదయ్య పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లో హోంశాఖ మంత్రి అమిషానుపై అట్రాసిటీ యాక్టు కేసు మరియు క్యాబినెట్ నుండి బర్త్ రాప్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి శ్రీనివాసు, దొగ్గల భాస్కరు, గుళ్ళు జఫనియా పాల్గొన్నారు.

## న్యాయవాదులు లైబ్రరీ ఏర్పాటుకు హామీ ఇచ్చిన కేంద్రమంత్రి...



**కరీంనగర్ డిసెంబర్ 24 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**

న్యాయవాదులకు డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు నిమిత్తం నిధులు మంజూరు చేయనున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ న్యాయవాదులకు హామీ ఇచ్చాడు. మంగళవారం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పివి రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి భేతి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు మంత్రి గారికి వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు పివి రాజ్ కుమార్ 1500 కు పైగా ఉన్న న్యాయవాదులు ఉన్న కరీంనగర్ బార్ అసోసియేషకు, న్యాయవాదులు మీటింగ్ ఏర్పాటు చేసుకోవడానికి ఒక్క కాన్ఫరెన్స్ హాల్, న్యాయవాదులకు డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు నిమిత్తం నిధులు మందులు చేయాలని కోరారు, వెంటనే స్పందించిన మంత్రి సంక్రాంతి లోపు డిజిటల్ లైబ్రరీకి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, ఉపాధ్యక్షులు రఘువీర్, జాయింట్ సెక్రెటరీ బీమా సాహెబ్, లైబ్రరీ సెక్రెటరీ కటకం రాజేందర్, స్పోర్ట్స్ సెక్రెటరీ మేడిపల్లి రవి, సీనియర్ ఈసీ నెంబర్ సుంకి దేవికిషన్, బెజ్జంకి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శాయంపేట ఎస్సై ని సన్మానించిన మాజీ ఎంపీపీ



**శాయంపేట మనవార్త (డిసెంబర్ 24)** శాయంపేట ఎస్సైగా జక్కుల పరమేష్ ఇటీవల ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్, మాజీ సర్పంచ్ కందగట్ల రవి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎం సి వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాదు నాగరాజు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు చింతల రవిపాల్ పాల్గొన్నారు. శ్రీ మత్స్యగిరి స్వామి ఆలయ కమిటీ చైర్మన్ సామల బిక్షపతి ఎస్సై ని కలిసి శాలువాతో సత్కరించారు.